RNI-TELTEL/2017/72695

12 జనవరి 2023

# శుభ తెలంగాణ

గురువారం | మేడ్చల్

సంపుటి : 5, సంచిక :313

ఎడిటర్: ఎన్ సీ శేఖర్

వెల: 4 రూ/.

Website: www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

## యాసంగి సాగు అదరహో



హైదరాబాద్(శుభ తెలంగాణ): యాసంగిలో అంచనాలకు మించి సాగు అవుతున్నది. గత ఏడాది విస్తారంగా వర్షాలు కురవడం.. ప్రాజెక్టులు, చెరువులన్నీ నీటితో కళకళలాడుతుండటంతో అన్నదాతలు ఏరువాక పనుల్లో నిమగ్నమయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా బుధవారం వరకు 28.56 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగు

వివరాలు 2లో..

# నాటు నాటు పాటకు గోల్డెన్ గ్లోబ్ అవార్డు

- ఆర్ఆర్ఆర్ కు సీక్వెల్..
- సీక్వెల్ కోసం మంచి ఆలోచన తట్టిందన్న దర్శక దిగ్గజం
- ప్రస్తుతం స్క్రిప్టు సిద్ధం చేస్తున్నామని వెల్లడి

హైదరాబాద్(శుభ తెలంగాణ): దర్శక దిగ్గజం ఎస్ఎస్ రాజ మౌళి తెరకెక్కించిన 'ఆర్ఆర్ ఆర్' చిత్రం అఖండ విజయం సాధించింది. విడుదలై ఏడాది దాటినా ఈ చిత్రం ఇప్పటికీ వార్తల్లో నిలుస్తూనే ఉంది. ఎన్నో అవార్డులు వస్తున్నాయి. తాజాగా ప్రతిష్ఠాత్మక 'గోల్డెన్ గ్లోబ్ అవార్డు'ను దక్కిం చుకుంది ఈ చిత్రం. ఈ సినిమాలోని నాటు నాటు పాటకు బెస్ట్ ఒరిజినల్ సాంగ్ కేటగిరీలో గోల్డెన్ గ్లోబ్ అవార్డు లభించింది. ఎన్టీఆర్, చరణ్, కీరవాణి, రాజమౌళి ఈ అవార్డు ప్రదానోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన రాజమౌళి సంచలన ప్రకటన చేశారు. ఆర్ఆర్ఆర్ సీక్వెల్ గురించి ప్రస్తావించారు. చిత్రాన్ని కొనసాగించేందుకు ఓ అద్భుతమైన ఆలోచన

వివరాలు 2లో..



## ఆన్ లైన్‌లో టికెట్ల అమ్మకాలు

- ఈ నెల 18న భారత్, న్యూజిలాండ్ మధ్య వన్డే మ్యాచ్
- 13వ తేదీ నుంచి ఆన్ లైన్లో టికెట్ల అమ్మకాలు
- పేటీఎంలో మాత్రమే టికెట్ల అమ్మకాలు ఉంటాయన్న అజారుద్దీన్



హైదరాబాద్(శుభ తెలంగాణ): హైదరాబాద్ లోని ఉప్పల్ క్రికెట్ స్టేడియం నాలుగేళ్ల తర్వాత తొలిసారి అంతర్జాతీయ క్రికెట్ కు ఆతిథ్యం ఇవ్వబోతోంది. ఈ నెల 18న భారత్, న్యూజిలాండ్ జట్ల మధ్య వన్డే జరుగుతోంది. వన్డే మ్యాచ్ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు అజారు ద్దీన్ చెప్పారు. ఈ నెల 13 నుంచి ఆన్ లైన్ లో టికెట్ల

వివరాలు 2లో..

## నేడు మహబూబాబాద్‌కు సీఎం కేసీఆర్



హైదరాబాద్(శుభ తెలంగాణ): నేడు మహబూబాబాద్ జిల్లాలో సీఎం కేసీఆర్ పర్యటిం చను న్నారు. ఈ మేరకు షెడ్యూల్ ఖరారైంది. ఉదయం

వివరాలు 2లో..

# తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా శాంతికుమారి

## రాష్ట్రానికి తొలి మహిళా సీఎస్ గా రికార్డ్

- ఉమ్మడి రాష్ట్ర చరిత్రలో తొలి తెలుగు మహిళా సీఎస్‌గా రికార్డు
- ఐఏఎస్‌గా మూడు దశాబ్దాలుగా వివిధ హోదాల్లో సమర్థ సేవలు
- టీఎస్ఐపాస్ అమలులో శాంతికుమారి కీలక భూమిక
- ఐక్యరాజ్య సమితి మిషన్‌లోనూ పనిచేసిన అనుభవం


నాపై ఎంతో నమ్మకంతో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా అవకాశం ఇచ్చిన ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్ రావుకు కృతజ్ఞతలు. నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా రాష్ట్ర అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తా. ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక కార్యక్రమాలతోపాటు అన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సహచర అధికారుల సమన్వయంతో, ప్రజాప్రతినిధుల సహకారంతో విజయవంతంగా అమలు చేయడానికి కృషిచేస్తా. రాష్ట్ర ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు.ద - శాంతికుమారి



హైదరాబాద్(శుభ తెలంగాణ): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా సీనియర్ ఐఏఎస్ అధికారి శాంతికుమారి నియమితులయ్యారు. మాజీ సీఎస్ సోమేశ్‌కుమార్ రిలీవ్ అయిన నేపథ్యంలో రాష్ట్రప్రభుత్వం 1989 బ్యాచ్ ఐఏఎస్ అధికారి శాంతికుమారిని కొత్త సీఎస్‌గా నియమించింది. ఈ మేరకు జీఏడీ కార్యదర్శి వీ శేషాద్రి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. వెనువెంటనే సీఎస్‌గా బాధ్యతలు చేపట్టిన శాంతికుమారి తన పేరుపై పలు రికార్డులను లిఖించుకున్నారు. తెలంగాణ తొలి మహిళా సీఎస్‌గా నిలిచారు. ఉమ్మడి ఏపీ మొదలు ఇప్పుడు రెండు తెలుగు రాష్ట్రాల్లో సీఎస్‌గా బాధ్యతలు చేపట్టిన తొలి తెలుగు మహిళగా ఆమె రికార్డు సృష్టించారు. తనకు అప్పగించిన ప్రతి పనిని సమర్థవంతంగా

వివరాలు 2లో..

## ప్రధాని మోదీ హైదరాబాద్ పర్యటన వాయిదా



హైదరాబాద్(శుభ తెలంగాణ): తెలంగాణలో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన వాయిదా పడిం ది. ఈనెల 19న ప్రధాని రా ష్ట్రానికి రావాల్సి ఉంది. హైద రాబాద్‌లో వందే భారత్ రైలు ప్రారంభో త్సవం సహా పలు అభివృద్ధి కార్యక్రమా లు చేప ట్టాల్సి ఉంది. సికింద్రా బాద్- విజయవాడ మధ్య


వివరాలు 2లో..

## అలాంటి ప్రయాణికులను అనుమతించొద్దు..



- భద్రతకు రిస్క్ ఉందని భావిస్తే విమాన ప్రయాణానికి నిరాకరించండి
- డ్యూటీ, స్టేషన్ మేనేజర్లకు ఎయిర్ ఇండియా ఆదేశాలు
- ఏదైనా ఘటన జరిగితే వెంటనే రిపోర్ట్ చేయాలని సూచన

వివరాలు 2లో..



## ప్రతీ భారతీయుడు గర్వించే ఘనత ఇది..

### ఆర్ఆర్ ఆర్ కు గోల్డెన్ గ్లోబ్ అవార్డుపై ప్రధాని మోదీ హర్షం

- నాటు నాటు పాటకు ఉత్తమ ఒరిజినల్ సాంగ్ విభాగంలో అవార్డు
- లాస్ ఏంజెల్స్ లో పురస్కారం స్వీకరించిన ఎంఎం కీరవాణి
- చిత్ర బృందాన్ని అభినందిస్తూ ట్వీట్ చేసిన ప్రధాని

వివరాలు 2లో..

## ప్రతి నెల పార్టీలో డెవలప్‌మెంట్ కనిపించాలి

హైదరాబాద్(శుభ తెలంగాణ): విభేదాలు పక్కన పెట్టి కలిసి కట్టుగా పని చేయాలని కాంగ్రెస్ నేతలకు ఆ పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జ్ మాణిక్ రావు థాక్రే దిశానిర్దేశం చేశారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం మొదటిసారి రాష్ట్రానికి వచ్చిన ఆయన గాంధీభవన్ లో పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డితో పాటుగా సీనియర్ నేతలు, వర్కింగ్ ప్రెసిడెంట్లతో వరుసగా

వివరాలు 2లో..



## నేను తెలంగాణలో ఉన్నా..

### పక్క రాష్ట్రంలోని రాజకీయాల గురించి నాకెందుకు?

- నా ఓటు హక్కు తెలంగాణలో ఉందన్న చిరంజీవి
- ఏపీ రాజకీయాల గురించి తెలుసుకోవాలన్న ఆసక్తి కూడా లేదని వ్యాఖ్య
- తన ఇంటికి న్యూస్ పేపర్లు కూడా రావన్న మెగాస్టార్

వివరాలు 2లో..

హైదరాబాద్(శుభ తెలంగాణ): ఏపీ రాజకీయాలపై మెగాస్టార్ చిరంజీవి ఆసక్తికర వ్యాఖ్య లు చేశారు. తాను తెలంగాణలో ఉంటున్నానని, తన ఓటు హక్కు కూడా ఇక్కడే ఉందని, పొరుగు రాష్ట్ర రాజకీయాల గురించి తనకెందుకని అన్నారు. ఏపీ రాజకీయాల్లో ఏం జరుగుతోందో



## బ్రెయిన్ డెడ్ నిర్ధారణపై దృష్టి పెట్టండి



- మెడికల్ కాలేజీల్లో ఎన్ఎంసీ నిబంధనలు పాటించాలి
- వీటిపై సూపరింటెండెంట్లదే పూర్తి బాధ్యత
- టీచింగ్ హాస్పిటళ్లపై సమీక్షలో మంత్రి హరీశ్‌రావు

వివరాలు 2లో..

# సుక్మా అడవుల్లో సర్జికల్ స్ట్రైక్స్

- మావోయిస్టు అగ్రనేత హిడ్మా హతం?
- భద్రతాదళాల చాపర్‌పై మావోల దాడి?
- అధికారికంగా ధ్రువీకరించని పోలీసులు

హైదరాబాద్(శుభతెలంగాణ): తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దులోని సుక్మా జిల్లా పరిధిలో బుధవారం సీఆర్పీఎఫ్ కోబ్రా, గ్రేహౌండ్స్ దళాలు మావోయిస్టు కేంద్రాలపై సర్జికల్ స్ట్రైక్స్ నిర్వహిస్తున్నట్టు తెలుస్తున్నది. ఈ దాడుల్లో మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు, పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ చీఫ్ హిడ్మాతోపాటు మరో ఇద్దరు మావోయిస్టులు చనిపోయినట్టు ప్రచారం జరుగుతున్నది. ఈ క్రమంలో భద్రతాదళాల చాపర్‌పై మావోయిస్టులు రాకెట్ బాంబులు విసిరినట్టు సమాచారం.



ఆ చాపర్ దెబ్బతిని అందులోని ఒక పైలట్‌తోపాటు మరో ఐదుగురు జవాన్లకు గాయాలైనట్టు తెలిసింది. అయినా, చాపర్‌లోని సిబ్బంది తమ లక్ష్యాన్ని పూర్తి చేసినట్టు తెలుస్తున్నది. ఛత్తీస్‌గఢ్, తెలంగాణ నుంచి అధికారులెవరూ ఈ విషయాన్ని అధికారికంగా ధ్రువీకరించలేదు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోలేదని, భద్రతా దళాల సభ్యులంతా సురక్షితంగా ఉన్నట్టు బుధవారం సాయంత్రం

వివరాలు 2లో..

## ఉచిత బియ్యం పంపిణీ మొదలు



- సాఫ్ట్‌వేర్ మాడిఫికేషన్ వల్లే జాప్యం
- మార్చి వరకు ఒక్కొక్కరికి 5 కేజీలు
- తర్వాత 6 కేజీల చొప్పున పంపిణీ
- ధరలను పెంచుతున్న కేంద్రం పేదల గురించి మాట్లాడటం విడ్డూరం
- మంత్రి గంగుల

వివరాలు 2లో..

### కమలాకర్ ఫైర్

హైదరాబాద్(శుభ తెలంగాణ): సీఎం కేసీఆర్ ఆదేశాలతో రాష్ట్రవ్యాప్తంగా బుధవారం నుంచి ఉచిత రేషన్ బియ్యం పంపిణీ ప్రారంభించినట్టు పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ తెలిపారు. సాఫ్ట్‌వేర్‌లో పలు మార్పులు చేయాల్సి రావడంతో బియ్యం

# నాటు నాటు పాటకు గోల్డెన్ గ్లోబ్ అవార్డు

- మొదటి పేజీ తరువాయి

తట్టిందని ప్రకటించారు. దాన్ని స్క్రిప్టుగా డెవలప్ చేసే పనిలో ఉన్నట్టు ధ్రువీకరించారు. 'సినిమా విడుదలై ఇంత గొప్ప ఆదరణ పొందినప్పుడు, మేము సీక్వెల్ చేయాలనే ఆలోచన వచ్చింది. మాకు కొన్ని మంచి ఐడియాలు వచ్చాయి. అయితే బలవంతంగా సీక్వెల్ తీయకూడదని అనుకున్నాం. ఆ తర్వాత, పాశ్చాత్య దేశాల్లోనూ ఆర్ఆర్ ఆర్ కు మంచి ఆదరణ చూసిన తర్వాత కొన్ని వారాల క్రితం మా నాన్న, మా కజిన్‌తో (రచన బృందంలో భాగమైన వారితో) మళ్లీ చర్చించా. అప్పుడు ఓ అద్భుతమైన ఆలోచన వచ్చింది. ఆ ఆలోచన ఆధారంగా వెంటనే కథ రాయడం ప్రారంభించాం. అయితే, స్క్రిప్ట్ పూర్తయ్యేదాకా సీక్వెల్ విషయంలో మేం ముందుకెళ్లలేం. ప్రస్తుతం మేమంతా అదే పనిలో ఉన్నాం' అని రాజమౌళి వెల్లడించారు.
నేను తెలంగాణలో ఉన్నా..

# పక్క రాష్ట్రంలోని రాజకీయాల గురించి నాకెందుకు?

- మొదటి పేజీ తరువాయి

తనకు తెలియదని, తెలుసుకోవాలన్న ఆసక్తి కూడా తనకు లేదని అన్నారు. తనకు ఏపీ రాజకీయాలతో సంబంధం లేదని చెప్పారు. తాను వంద శాతం రాజకీయాల్లో లేనని ఇప్పటికే చాలా సార్లు చెప్పానని, తన పూర్తి దృష్టి సినిమాలపైనే ఉందని అన్నారు. తన ఇంటికి న్యూస్ పేపర్లు కూడా రావని చెప్పారు. తనకు విశాఖలో ఇల్లు ఉండాలని కోరుకున్నానని... అయితే తన కోరికకు, ఏపీ రాజకీయాలను సంబంధం లేదని అన్నారు. గతంలో తాను దర్శకుల గురించి చేసిన వ్యాఖ్యలు కొరటాల శివను ఉద్దేశించి చేసినవి కాదని చెప్పారు. తన వ్యాఖ్యలను వక్రీకరించారని అన్నారు. ఓ టీవీ ఛానల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

# ప్రతీ భారతీయుడు గర్వించే ఘనత ఇది..

ఆర్ఆర్ఆర్ సినిమాలోని నాటు నాటు పాటకు ప్రతిష్ఠాత్మక గోల్డెన్ గ్లోబ్ అవార్డు దక్కడంపై భారత ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. ట్విట్టర్ వేదికగా హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారం ప్రతి భారతీయుడిని ఎంతో గర్వించేలా చేసిందన్నారు. మ్యూజిక్ డైరెక్టర్ కీరవాణి, రచయిత చంద్రబోస్, గాయకులు రాహుల్ సిప్లిగంజ్, కాల భైరవ, నృత్య దర్శకుడు ప్రేమ్ రక్షిత్ తో పాటు దర్శకుడు రాజమౌళి, హీరోలు రామ్ చరణ్, ఎన్టీఆర్ పేర్లు ప్రస్తావిస్తూ చిత్ర బృందానికి ప్రధాని శుభాకాంక్షలు తెలిపారు. ఎంఎం కీరవాణి స్వరపరిచిన నాటు నాటు పాటకు.. ఉత్తమ ఒరిజినల్ సాంగ్ విభాగంలో గోల్డెన్ గ్లోబ్ అవార్డు దక్కింది. అమెరికాలోని లాస్ ఏంజెల్స్ లో జరిగిన ప్రదానోత్సవంలో కీరవాణి అవార్డు అందుకున్నారు. 'ఇది చాలా ప్రత్యేకమైన ఘనత. ఎంఎం కీరవాణి, ప్రేమ్ రక్షిత్, కాల భైరవ, చంద్రబోస్, రాహుల్ సిప్లిగంజ్ కు నా అభినందనలు. ఎస్ఎస్ రాజమౌళి, జూ. ఎన్టీఆర్, రామ్ చరణ్ తో పాటు మొత్తం చిత్ర బృందాన్ని కూడా అభినందిస్తున్నా. ఈ ప్రతిష్ఠాత్మక గౌరవం ప్రతి భారతీయుడిని ఎంతో గర్వించేలా చేసింది' అని ప్రధాని ట్వీట్ చేశారు.

# నేడు మహబూబాబాద్‌కు సీఎం కేసీఆర్

- మొదటి పేజీ తరువాయి

9.45నిమిషాలకు మహబూబాబాద్ హెలిప్యాడ్?కు కేసీఆర్ చేరుకుంటారు. ఉదయం 10 గంటలకు బీఆర్ఎస్ పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవం జరగనుంది. అనంతరం జిల్లా కేంద్రంలోని నూతన సమీకృత కలెక్టరేట్ భవన సముదాయన్ని కేసీఆర్ ప్రారంభించనున్నారు. ఇక సీఎం పర్యటన నేపథ్యంలో.. అన్ని ఏర్పాట్లును అధికారులు పూర్తి చేశారు. మంత్రి సత్యవతి రాథోడ్ అక్కడికి చేరుకుని ఏర్పాట్లను పరిశీలించారు. ఉదయం 11.30 నుండి 12.30 వరకు 10 వేల మంది స్థానిక ప్రజాప్రతినిధులతో సీఎం కేసీఆర్ సమీక్షా సమావేశం కానున్నారు. మధ్యాహ్నం ఒంటి గంటకు కలెక్టర్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించనున్నారు. అనంతరం 2 గంటలకు సీఎం కేసీఆర్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు పయనం కానున్నారు.

## ఆన్ లైన్‌లో టికెట్ల అమ్మకాలు

- మొదటి పేజీ తరువాయి

అమ్మకాలు జరుగుతాయని తెలిపారు. ఆఫ్ లైన్ లో టికెట్లను అమ్మబోవడం లేదని చెప్పారు. ఆన్ లైన్ లో పేటీఎంలో మాత్రమే టికెట్లను విక్రయిస్తామని తెలిపారు. ఎల్బీ స్టేడియం, గచ్చిబౌలి స్టేడియంలలో ఈ నెల 15 నుంచి 18 వరకు ఉదయం 10 నుంచి 3 గంటల వరకు ఫిజికల్ టికెట్లను తీసుకోవాలని చెప్పారు. జనవరి 14న న్యూజిలాండ్ జట్టు, 16వ తేదీన భారత జట్టు హైదరాబాద్ కు వస్తాయని తెలిపారు. న్యూజిలాండ్ జట్టు 15వ తేదీన ప్రాక్టీస్ చేస్తుందని... 17న ఇరు జట్లు ప్రాక్టీస్ సెషన్లో పాల్గొంటాయని చెప్పారు.

# ప్రతి నెల పార్టీలో డెవలప్‌మెంట్ కనిపించాలి

- మొదటి పేజీ తరువాయి

భేటీ అయ్యారు. నేతలకు వారి జిల్లాల్లో ఉన్న పరిస్థితులు, బలాబలాలు గురించి తెలుసుకున్నట్లుగా తెలుస్తోంది. వచ్చే ఎన్నికలే లక్ష్యంగా పని చేద్దామని నేతలకు థాక్రే సూచించారు. ప్రతి పబ్లిక్ ఇష్యూను వదలకుండా పోరాటం చేయాలని నేతలకు ఆయన చెప్పారు. సర్కార్ వ్యతిరేకతను పార్టీకి కలిసొచ్చేలా వ్యూహరచన చేయాలని నేతలకు థాక్రే సూచించారు. ఈగోలతో కాకుండా ఇష్టంతో పనిచేయాలని, మనమంతా కుటుంబసభ్యుల మేనని నేతలకు వివరించారు. ప్రతి నెల పార్టీలో డెవలప్?మెంట్ కనిపించాలని మాణిక్ రావు థాక్రే నేతలకు చెప్పారు.

# ప్రధాని మోదీ హైదరాబాద్ పర్యటన వాయిదా

- మొదటి పేజీ తరువాయి

రైల్వే ఆధునికీకరణ పనులకు శంకుస్థాపన, కాజీపేట్‌లో కోచ్ ఫ్యాక్టరీకి సంబంధించిన పనులకు ప్రధాని శ్రీకారం చుట్టాల్సి ఉంది. అదే రోజు సాయంత్రం పరేడ్ గ్రౌండ్ లో బహిరంగ సభకు కూడా బీజేపీ రాష్ట్ర నాయకులు ప్లాన్ చేశారు. కానీ, ప్రధాని షెడ్యూల్ లో మార్పుల కారణంగా ఈ పర్యటన వాయిదా పడినట్లు తెలుస్తుంది. మోదీ రాకపోవడంతో ఈ పనులన్నీ వాయిదా వేసినట్లు తెలుస్తోంది. ప్రధాని పర్యటన తాత్కాలికంగానే వాయిదా పడిందని, త్వరలోనే మోదీ తెలంగాణకు వస్తారని బీజేపీ నేతలు చెబుతున్నారు.

# తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా శాంతికుమారి

- మొదటి పేజీ తరువాయి

పూర్తి చేస్తారని, ప్రభుత్వ పథకాలను పారదర్శకంగా అమలు చేస్తారని శాంతికుమారికి మంచి పేరున్నది. తెలంగాణ రాష్ట్రావిర్భావం తర్వాత ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టిసారించిన టీఎస్ఐపాస్ అమలులో శాంతికుమారి కీలక పాత్ర పోషించారు.

**సమర్థురాలైన అధికారిగా విశేష సేవలు**

శాంతికుమారి 1965 ఏప్రిల్ 7వ తేదీన ఆంధ్రప్రదేశ్‌లో జన్మించారు. ఎమ్మెస్సీ మెరైన్ బయాలజీ చదివారు. అమెరికాలో ఎంబీఏ పూర్తి చేశారు. 1989లో ఐఏఎస్ అధికారిగా బాధ్యతలు స్వీకరించారు. మూడు దశాబ్దాలనుంచీ ఐఏఎస్‌గా పేదరిక నిర్మూలన, సమ్మిళిత అభివృద్ధి, విద్య, వైద్య ఆరోగ్య రంగాలు, సిల్ డెవలప్‌మెంట్, అటవీశాఖల్లో వివిధ హోదాల్లో సేవలందించారు. మెదక్, నిజామాబాద్ జిల్లాల్లో జాయింట్ కలెక్టర్‌గా, మెదక్ కలెక్టర్‌గా, ఇంధన శాఖ, సాంఘిక సంక్షేమశాఖల్లో డిప్యూటీ సెక్రటరీగా, డైరెక్టర్‌గా, సర్వే సెటిల్మెంట్ విభాగంలో ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా, గ్రామీణాభివృద్ధి, గిరిజన సంక్షేమ శాఖల్లో కమిషనర్‌గా, జాయింట్ సెక్రటరీగా, సెర్ప్ అదనపు సీఈవోగా పనిచేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2015 మే నుంచి 2018 మార్చి వరకు సీఎంవోలో ముఖ్య కార్యదర్శిగా పనిచేసిన శాంతికుమారి.. రాష్ట్ర ప్రభుత్వ విప్లవాత్మక సంస్కరణ టీఎస్ఐపాస్ అమలులో కీలకపాత్ర పోషించారు. 'ఇండస్ట్రీ చేజింగ్ సెల్'కు స్పెషల్ సెక్రటరీగా పనిచేశారు.
ఆ తర్వాత వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖకు ముఖ్యకార్యదర్శిగా విధులు నిర్వహించారు. ప్రస్తుతం అటవీశాఖలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్నారు. 2013 ఆగస్టు నుంచి 2015 మే వరకు దాదాపు రెండేండ్లపాటు ఐక్యరాజ్యసమితి కార్యక్రమంలో భాగస్వామి అయ్యారు. 1990 ఏప్రిల్ నుంచి నవంబర్ వరకు అరుణాచల్ ప్రదేశ్‌లోని ఛాంగ్లాంగ్ జిల్లా కలెక్టర్‌గా సైతం విధులు నిర్వహించారు.

**నాలుగో మహిళా సీఎస్**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మొదలుకొని ఇప్పటి ఉభయ తెలుగు రాష్ట్రాల్లో శాంతికుమారి నాలుగో మహిళా సీఎస్‌గా నిలిచారు. ఉమ్మడి రాష్ట్రంలో 2002లో సతీనాయర్, 2012లో మిన్నీ మాథ్యూస్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులుగా వ్యవహరించారు. సతీనాయర్ ఆరునెలలు, మిన్నీ మాథ్యూస్ 10 నెలలపాటు సీఎస్‌గా కొనసాగారు. వారిద్దరూ కేరళకు చెందినవారు. రాష్ట్ర విభజన అనంతరం 2019లో ఆంధ్రప్రదేశ్ సీఎస్‌గా నీలమ్ సాహ్ని రెండు నెలలపాటు ఆ పదవిలో ఉన్నారు. ఈ కోవలో శాంతికుమారి నాలుగో మహిళ.
తెలంగాణ రాష్ట ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పదవిలో ఆమె 2025 ఏప్రిల్ వరకు కొనసాగనున్నారు. ఆమె పూర్తికాలం ఆ పదవిలో కొనసాగితే, దీర్ఘకాలంపాటు పనిచేసిన మహిళా సీఎస్‌గా మరో
రికార్డును సైతం సొంతం చేసుకోనున్నారు. తెలంగాణ రాష్ట్రానికి ఆరో సీఎస్‌గా శాంతికుమారి వ్యవహరించనున్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2014లో మొదటి సీఎస్‌గా రాజీవ్ శర్మ నియమితులయ్యారు. ఆయన తర్వాత ప్రదీప్ చంద్ర, ఎస్పీ సింగ్, ఎస్కే జోషి, సోమేశ్ కుమార్ సీఎస్‌లుగా పనిచేశారు.

# అలాంటి ప్రయాణికులను అనుమతించొద్దు..

రెండు దురదృష్టకర సంఘటనలతో టాటా గ్రూపుకు చెందిన ఎయిర్ ఇండియా మేనేజ్ మెంట్ లో చురుకుదనం వచ్చింది. ఇదే తరహా మరో ఘటనకు చోటు ఇవ్వరాదన్న ఉద్దేశ్యంతో కొన్ని మార్గదర్శకాలు జారీ చేసింది. దురుసు ప్రవర్తనతో కూడిన ప్రయాణికుల గురించి వెంటనే సమాచారం అందించాలంటూ క్యాబిన్ క్రూ సిబ్బందికి ఆదేశాలు జారీ చేసింది. ఎవరైనా ప్రయాణికుడు, ప్రయాణికులతో తోటి ప్రయాణికులకు రిస్క్ ఉంటుందని భావిస్తే వారి ప్రయాణానికి నిరాకరించాలని డ్యూటీ మేనేజర్, స్టేషన్ మేనేజర్ కు సూచించింది. ప్రయాణికుల మధ్య దురుసు ఘటన ఏదైనా చోటు చేసుకుంటే, తర్వాత వారు రాజీ పడినా, సంబంధిత ఘటనపై విమానం ల్యాండ్ అయిన వెంటనే ఎయిర్ పోర్ట్ అధికారులకు లిఖిత పూర్వకంగా రిపోర్ట్ చేయాలని ఆదేశించింది. ఎయిర్ ఇండియా అంతర్జాతీయ విమాన సర్వీసుల్లో మద్యం సేవించిన ఇద్దరు ప్రయాణికులు తోటి ప్రయాణికులపై మూత్ర విసర్జన చేసిన ఘటనలు వెలుగు చూడడం తెలిసిందే. వీటి తర్వాత ఎయిర్ ఇండియా తీవ్ర విమర్శలపాలైంది. వీటిపై తాము వెంటనే స్పందించి ఉండాల్సిందని టాటా గ్రూపు చైర్ పర్సన్ చంద్రశేఖరన్ కూడా వ్యాఖ్యానించడం గమనార్హం.

# ఉచిత బియ్యం పంపిణీ మొదలు

- మొదటి పేజీ తరువాయి

పంపిణీ కొంత ఆలస్యం జరిగిందని పేర్కొన్నారు. డిసెంబర్ వరకు కేంద్రం ఇచ్చిన ఐదు కిలోలకు అదనంగా రాష్ట్రం సొంత ఖర్చులతో రాష్ట్రంలోని ప్రతి రేషన్‌కార్డుదారునికి పది కిలోల చొప్పున ఉచితంగా బియ్యం పంపిణీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. లబ్ధిదారులెవరూ ఆందోళన చెందొద్దని, యథావిధిగా బియ్యం పంపిణీ కార్యక్రమం కొనసాగుతుందని స్పష్టంచేశారు. ఈ మేరకు మంత్రి బుధవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. గతంలో పీఎంజీకేఏవై కింద కేంద్రం ఆలస్యంగా నిర్ణయం వెలువరించడంతో 2021 మే నుంచి 2022 డిసెంబర్ వరకు 20 నెలలకు గాను ఒకో వ్యక్తికి 200 కేజీల బియ్యం ఇవ్వాల్సి ఉండగా 203 కేజీలు ఇచ్చినట్టు తెలిపారు. తద్వారా 2021 మే, 2022 మే, జూన్ నెలల్లో రాష్ట్రం అదనంగా పంపిణీ చేసిన ఒకో కిలోని ఈ జనవరి నుంచి మార్చి వరకు సర్దుబాటు చేస్తామని వెల్లడించారు. ఈ నేపథ్యంలో 2023 మార్చి వరకు ఒకో వ్యక్తికి ఐదు కిలోల చొప్పున, ఏప్రిల్ నెల నుంచి యథావిధిగా ఒక్కో వ్యక్తికి 6 కిలోల చొప్పున ఉచిత బియ్యం పంపిణీ చేయనున్నట్టు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటి నుంచి ఇస్తున్నట్టుగానే ఒక్కొక్కరికి 6 కేజీల చొప్పున బియ్యం అందిస్తుందని, ఇందులో ఎలాంటి కోత లేదని స్పష్టంచేశారు. ప్రజలను ఎలాంటి తికమకకు గురి చేయవద్దని సూచించారు.

ధరలు పెంచి.. పేదల గురించి మాటలా?
ఓ వైపు ప్రజలు నిత్యం వాడుకునే పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ వంటి వాటిపై ధరల్ని పెంచుతున్న కేంద్ర ప్రభుత్వం ఉచిత బియ్యం గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉన్నదని మంత్రి గంగుల ఆగ్రహం వ్యక్తంచేశారు. కరోనా సంక్షోభ సమయంలో పేదలకు ఉచిత బియ్యంతోపాటు రెండు నెలలు రూ.1500 చొప్పున, వలస కార్మికులకు సైతం రూ.500 చొప్పున అందించిన ఘనత తెలంగాణ ప్రభుత్వానిదేనన్నారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణలో కేవలం 54.48 లక్షల కార్డులకు మాత్రమే 5 కిలోల చొప్పున అందిస్తున్నదని, కానీ, సీఎం కేసీఆర్ అదనంగా వంద కోట్ల భారాన్ని భరిస్తూ మరో 92 లక్షల మందికి 6 కిలోల బియ్యం అందిస్తున్నారని పేర్కొన్నారు. పేదల నడ్డివిరుస్తున్న కేంద్రం పేదలకు బియ్యం పంపిణీపై మొసలి కన్నీరు కారుస్తున్నదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వంపై మరోసారి ఇష్టారీతిన విమర్శలు చేస్తే సహించేది లేదని బీజేపీ నేతలను హెచ్చరించారు.

# సుక్మా అడవుల్లో సర్జికల్ స్ట్రైక్స్

- మొదటి పేజీ తరువాయి

బస్తర్ ఐజీ సుందర్‌రాజ్ తెలిపారు. ఎల్మగుండ శిబిరానికి 15 కిలోమీటర్ల దూరంలో ఈ దాడులు, కాల్పులు జరిగినట్లు తెలుస్తున్నది. మావోయిస్టు అగ్రనేత హిడ్మా తప్పించుకున్నాడని రాత్రి వరకు మరికొన్ని వార్తలు పుట్టుకొచ్చాయి. హిడ్మాను టార్గెట్ చేయడం అంత సులభం కాదని, అతనికి భద్రతగా దాదాపు 300 మందికిపైగా మావోయిస్టు సైన్యం ఉంటుందని సమాచారం. అతడిని చేరుకోవాలంటే మూడు నుంచి ఐదు కిలోమీటర్ల రేంజ్‌లో మొదట మిలిషీయా దళం, రెండో అంచె భద్రతగా సెకండ్ ఫైరింగ్ టీమ్, మూడో అంచెలో ఫైనల్ ఫైరింగ్ టీమ్ ఉంటారని సమాచారం. ఈ మూడెంచల భద్రతను దాటుకొని హిడ్మాను చంపడమంటే మాటలు కాదని అంటున్నారు. అందుకే కూంబింగ్ కోసం చాపర్‌ను ఉపయోగించి.. దాని ద్వారా దాడులు చేసినట్టు తెలుస్తున్నది. అయితే, హిడ్మా తలపై రూ.45 లక్షల రివార్డు ఉన్నది. గతంలోనూ హిడ్మా చనిపోయినట్టు వార్తలు వచ్చాయి. కావాలనే ఇలాంటి డైవర్షన్ వ్యూహాలు చేస్తుంటాడని అంటున్నారు. పాఠశాల స్థాయి వరకే చదువుకున్న హిడ్మా.. ఇంగ్లిష్, హిందీ అనర్గళంగా మాట్లాడతాడు. స్థానికుల మద్దతుతో అతనికి భద్రతా దళాల కూంబింగ్, సెర్చ్ ఆపరేషన్లు త్వరగా తెలుస్తాయట. అతని ఇంటెలిజెన్స్ నెట్‌వర్క్ ద్వారా కొన్ని కిలోమీటర్ల అవతల ఉన్న భద్రతా దళాల కదలికలు కూడా పసిగడతాడని అంటున్నారు.

# రిటర్న్ టికెట్‌పై 10 శాతం రాయితీ

సంక్రాంతి పండుగ నేపథ్యంలో ప్రయాణికులకు టీఎస్ఆర్టీసీ శుభవార్త అందించింది. ఊళ్లకు వెళ్లి తిరిగివచ్చే ప్రయాణికులు రానుపోను టికెట్లు ముందుగానే బుక్ చేసుకొంటే రిటర్న్ జర్నీ టికెట్‌పై 10 శాతం రాయితీని అందిస్తున్నట్టు ప్రకటించింది. ఈ ఆఫర్ ఈ నెల 31 వరకు ఉంటుందని హైదరాబాద్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పురుషోత్తం నాయక్ బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రయాణికులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. పండుగ నేపథ్యంలో ఈ నెల 14 వరకు 4,233 ప్రత్యేక బస్సులు నడుపుతున్నామని తెలిపారు. జూబ్లీ బస్‌స్టేషన్ నుండి నిజామాబాద్, కరీంనగర్, మెదక్ వైపు 1,184 బస్సులు, ఎల్బీ నగర్ నుండి ఖమ్మం, నల్లగొండ, విజయవాడ, ఏపీలోని ఇతర ప్రాంతాలకు 1,133 బస్సులు, ఉప్పల్ నుండి వరంగల్, తొర్రూర్ వైపు 683 బస్సులు, ఆరంగఢ్ నుండి మహబూబ్‌నగర్, కర్నూలు వైపు 814 బస్సులు, ఎంజీబీఎస్ నుండి సత్తుపల్లి, భద్రాచలం, విజయవాడ, ఏపీలోని ఇతర ప్రాంతాలకు 419 బస్సులు నడుపుతున్నట్టు వెల్లడించారు.

# సంక్రాంతిలోపే గ్రూప్-1 ప్రిలిమ్స్ ఫలితాలు

హైదరాబాద్, : ఉద్యోగార్థులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న గ్రూప్-1 ప్రిలిమ్స్ ఫలితాల వెల్లడికి మార్గం సుగమమైంది. ఓ అభ్యర్థి స్థానికత వివాదం నేపథ్యంలో నిలిచిపోయిన ఈ ఫలితాలను విడుదల చేసేందుకు హైకోర్టు అనుమతిచ్చింది. సదరు అభ్యర్థి అభ్యర్థన కారణంగా ఈ ఫలితాలను నిలిపివేయడం సరికాదని, ఆ అభ్యర్థి స్థానికత అంశంపై తర్వాత విచారణ జరుపుతామని బుధవారం స్పష్టం చేసింది. దీంతో సంక్రాంతిలోపే ఫలితాలను వెల్లడిస్తామని టీఎస్‌పీఎస్సీ వర్గాలు తెలిపాయి. ఏడో తరగతి నుంచి పీజీ వరకు తెలంగాణలో చదవిన తనకు స్థానికత కోటాను వర్తింపజేయకపోవడాన్ని సవాలు చేస్తూ పీ నిహారిక అనే యువతి హైకోర్టును ఆశ్రయించడంతో స్థానికతను పరిగణనలో తీసుకోవాలని సింగిల్ జడ్జి గతంలో టీఎస్‌పీఎస్సీని ఆదేశించారు. ఈ తీర్పును సవాలు చేస్తూ టీఎస్‌పీఎస్సీ దాఖలు చేసిన అప్పీల్ పిటిషన్‌పై జస్టిస్ అభినంద్‌కుమార్ షావిలి, జస్టిస్ పీ కార్తీక్‌తో కూడిన ధర్మాసనం తాజాగా విచారణ జరిపింది.

# యాసంగి సాగు అదరహో

- మొదటి పేజీ తరువాయి

అయినట్టు వ్యవసాయ శాఖ వెల్లడించింది. అత్యధికంగా వరి 18 లక్షల ఎకరాలు, మొక్కజొన్న 3.21 లక్షల ఎకరాలు, శనగ 3.27 లక్షల ఎకరాలు, వేరుశనగ 2.07 లక్షల ఎకరాల్లో సాగైనట్టు పేర్కొన్నది. గత యాసంగిలో ఇదే సమయానికి కేవలం 14.81 లక్షల ఎకరాల్లో సాగు కావడం గమనార్హం.

# బ్రెయిన్ డెడ్ నిర్ధారణపై దృష్టి పెట్టండి

హైదరాబాద్, : టీచింగ్ హాస్పిటళ్లలో బ్రెయిన్ డెడ్ డిక్లరేషన్ జరిగే దిశగా ప్రయత్నాలు చేయాలని ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు ఆదేశించారు. అవయవ దానాన్ని ప్రోత్సహించి, ఇతరుల ప్రాణాలను కాపాడేందుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న టీచింగ్ హాస్పిటళ్ల పనితీరుపై బుధవారం ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ మార్గనిర్దేశనం, అధికారులు, సిబ్బంది సమష్టి కృషి వల్ల వైద్యారోగ్య రంగంలో తెలంగాణ దేశంలోనే మూడో స్థానానికి చేరుకున్నదని, మొదటి స్థానానికి చేరడమే లక్ష్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం అన్నిరకకాల చర్యలు తీసుకుంటున్నదని, సిబ్బంది ఉత్సాహంగా పనిచేసి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్నారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు పలు కీలక ఆదేశాలు ఇచ్చారు. ఈ సమీక్షలో హెల్త్ సెక్రటరీ రిజ్వీ, కుటుంబ సంక్షేమ కమిషనర్ శ్వేత మహంతి, డీఎంఈ రమేశ్ రెడ్డి, టీఎస్ఎంఎస్ఐడీసీ ఎండీ చంద్రశేఖర్ రెడ్డి, టీవీవీపీ కమిషనర్ అజయ్ కుమార్, డీపీహెచ్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

**మంత్రి హరీశ్‌రావు ఆదేశాలు**

దవాఖానల్లో వైద్యులు 24 గంటలు అందుబాటులో ఉండాలి.
అవసరమైతే తప్ప పైదవాఖానలకు రెఫర్ చేయరాదు.
మెడికల్ కాలేజీలన్నీ ఎన్ఎంసీ నిబంధనల ప్రకారం నడుచుకోవాలి. దీనికి సూపరింటెండెంట్లదే బాధ్యత.
స్కాలర్‌షిప్పులు, వేతనాలకు సంబంధించిన బిల్లులు ఎప్పటికప్పుడు క్లియర్ చేస్తున్నాం. జాప్యం జరగకుండా చూసుకోవాలి.
డిశ్చార్జి అయిన పేషెంట్లకు ఉచితంగా మందులు ఇచ్చి పంపాలి. ఈ విషయం పేషెంట్లకు తెలిసేలా బోర్డు ఏర్పాటు చేయాలి.
అవసరమైతే రాత్రి వేళ పోస్టుమార్టం జరిగేలా చూడాలి.
అన్ని పరికరాలు, యంత్ర పరికరాలు కండిషన్‌లో ఉండాలి.
టిఫా సానింగ్ సేవలు గర్భిణులకు నిరంతరం అందాలి.
కొత్త మెనూ ప్రకారం డైట్ అందుతుం దా లేదా అని తరుచూ పరిశీలించాలి.

# బయ్యారం మండల కేంద్రంలో వ్యవసాయ భూముల్లో రియల్ ఎస్టేట్ దందా ..?

- మౌనంగా ఉన్న వీడని అధికారులు ..?
- విలేఖరిని కులం రంగు పూస్తూ.. ఫోన్ లో బెదిరింపులు ..?

మహబూబాబాద్ జిల్లా బయ్యారంలో కొందరు ఎటువంటి అనుమతులు లేకుండా అధికారులను మ్యానేజ్ చేస్తూ పంట పండే వ్యవసాయ భూములను రోడ్డు పక్కనే ఉన్న వాటిని టార్గెట్ చేస్తూ ఎకరం 50 , 60 లక్షల్లో కొనుగోలు చేసి గజం 8 నుండి పది వేల వరకు అమ్మకాలు సాగిస్తున్నట్లు ఆరోపణలు వెలువడుతున్నాయి . బయ్యారం మండల కేంద్రంలోని బయ్యారం రెవిన్యూ గ్రామ పరిదిలో సర్వే నెంబరు 625, 632 , లో గల 6 ఎకరాలలో కొందరు గిరిజనుల ముసుగులో తమకే హక్కులు ఉన్నాయంటూ గిరిజన ప్రాంతాలలో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకోవచ్చని బహిరంగంగా మచ్చుటిస్తూ దీనిపై రియల్ ఎస్టేట్ వ్యాపారం నిర్వహిస్తున్న ప్రదేశానికి వెళ్లి చిత్రకరించి అనంతరం దీనిని తెలుసుకున్న రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్న కొందరు దిశ విలేఖరి ని ఫోన్ లో గతంలో రెడ్డి వాళ్లు చేస్తే రాశావా .. లంబాడోళ్లు చేస్తే మీరు ఫోటోలు తీస్తారా .. మీ సంగతి తరువాత చెప్తా అంటూ బెదిరింపు కాల్స్ చేస్తున్నారు . దీనిపై రియల్ వ్యాపారికి ఫోన్ లో దిశ కులం, మతం , పార్టీల .. ఎవరి పక్షం కాదని ప్రజల పక్షం అని బదులు ఇవ్వడం జరిగింది . దీనిపై ఇంచార్జి బయ్యారం పంచాయితి కార్యదర్శి శ్రీదర్ ను వివరణ కోరగా మండలంలో ఇల్లందు మహబూబాబాద్ ప్రధాన రహదారిపై వ్యవసాయ భూమల్లో రియల్ ఎటస్టేట్ ప్లాట్లు చేసుకోవాడిని ఎవరికి అనుమతి లేదని , గిరిజనులకు , గిరిజనేతరులకు కూడా రియల్ వ్యాపారం వర్తించదని తెలిపారు. దీనిపై పూర్తి సమాచారం రెవిన్యూ అధికారులను అడగాలని బదులిచ్చారు..



# స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలు ప్రారంభించిన

- ఎస్వీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేష్ మరియు సూర్యాపేట సిఐ రాజశేఖర్



సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎస్ వి కళాశాలలోని స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలు జ్యోతి వెలిగించి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఎస్వీ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు , సూర్యాపేట పట్టణ సిఐ రాజశేఖర్ , శ్రీనివాస్, చీకూరి కృష్ణ, నాగలక్ష్మి, ఎస్సైలు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పోలీస్ మల్టీజోన్ ఐజి షహనాజ్ ఖాసింను మర్యాదపూర్వకంగా కలిసిన సూర్యాపేట జిల్లా ఎస్పీ రాజేంద్రప్రసాద్

**పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవం**



సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పోలిస్ మల్టీ జోన్ 2 ఐజి షాహనవాజ్ ఖాసిం ని సూర్యాపేట జిల్లా ఎస్పీ రాజేంద్రప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా యొక్క భౌగోళిక స్థితిగతులు, స్నేహపూర్వక పోలీసింగ్, శాంతి భద్రతల పర్యవేక్షణ, నేరాల నియంత్రణ, కేసుల స్థితిగతులు, నేరాల నివారణకు ముందస్తు ప్రణాళిక, పోలీసు పని విభాగాల అమలు, పోలీస్ స్టేషన్ ల నిర్వహణ మొదలగు అంశాల గురించి ఐసి ఎస్పీ వివరించడం జరిగినది. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవం జనవరి 12వ తేదీ స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకొని నిర్వహిస్తున్న జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో యువతకు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని జిల్లా ఎస్పీ జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో యువ రన్, రక్తదాన శిబిరాలు, క్రీడా పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని యువత విద్యార్థులు ఈ కార్యక్రమాలలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు.

# పెద్దకర్మ



**కుత్బుల్లాపూర్ :** కృషి హై స్కూల్ డైరెక్టర్ , ప్రిన్సిపల్ శ్యాంప్రసాద్ మాతృమూర్తి వనజ మేడం ఆదివారం సాయంత్రం పరమపదించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ నేడు అనగా గురువారం పెద్దకర్మ జరుపబడును కావున తెలియ పరచడమైనది.

ఇట్లు బికుమారుడు

కృషి హై స్కూల్ డైరెక్టర్ , ప్రిన్సిపల్ పోరంకి శ్యాం ప్రసాద్ మరియు కుటుంబ సభ్యులు

# ముగ్గుల పోటీల్లో ఉప్పొంగిన మహిళల ఉత్సాహం





ఉప్పల్ నియోజకవర్గంలో ముందే వచ్చిన సంక్రాంతి శోభ. ఘనంగా ముగ్గుల పోటీలు,కోలాటాలు,చిన్న పిల్లలకు భోగి పండ్ల పోసే కార్యక్రమం.

సంక్రాంతి సంబరాల్లో భాగంగా హైదరాబాద్ నగర మాజీ మేయర్ బొంతు రామ్మోహన్-కార్పొరేటర్ శ్రీదేవి యాదవ్ ఆధ్వర్యంలో ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని ,చిల్కానగర్, నాచారం,హబ్సిగుడ, రామాంతాపూర్,ఉప్పల్ డివిజన్ల మహిళల కోసం స్థానిక మున్సిపల్ గ్రౌండ్స్ లో ముగ్గుల పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొని విజేతలైన మహిళలకు డివిజన్ల వారీగా ప్రథమ, ద్వితీయ,తృతీయ బహుమతులను మరియు పాల్గొన్న వారందరికీ కూడా బహుమతులను ప్రదానం చేశారు. అనంతరం అయా డివిజన్ల నుంచి వచ్చిన చిన్న పిల్లలకు వేద పండితుల ఆశీర్వచనంతో సంప్రదాయ "భోగి పండ్లు" పోసే కార్యక్రమం కూడా నిర్వహించి,మహిళలు, యువతులతో కలిసి కోలాటంలో పాల్గొన్నారు.

ఈ సంధర్బంగా శ్రీదేవి మాట్లాడుతూ...

ఆడపడుచులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని,సంప్రదాయ ముగ్గులు వేసి ఉప్పల్ కి సంక్రాంతి శోభను ముందుగానే తీసుకువచ్చారని,గత రెండేళ్లుగా ప్రజలు పడుతున్న కష్టాలు,బాధలు,వైరస్ లను భోగి మంటలలో అగ్ని దేవుడికి ఆహుతి చేసి,రాబోయే కాలంలో సుఖ,సంతోషాలను ప్రసాదించాలని భగవంతుణ్ణి కోరుకుంటున్నట్లు,పల్లెలు నిజమైన ప్రగతి కేంద్రాలు కావాలని పల్లె ప్రగతి,పట్టణ ప్రగతి చేపట్టి, గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలనే మాటను నిజం చేస్తూ సిఎం కేసిఆర్ గారు చేస్తున్న ప్రయత్నంతో నిజమైన సంక్రాంతి వచ్చిందని,సంక్రాంతిలో క్రాంతిని తెలంగాణ ప్రజలు అందించారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో చిలుకానగర్ కార్పోరేటర్ బన్నాల గీత ప్రవీణ్ స్టాండింగ్ కౌన్సిల్ మాజీ సభ్యులు గొల్లూరి అంజయ్య గారు, ఉప్పల్ మాజీ కార్పోరేటర్ మేకల అనల హన్మంత్ రెడ్డి రామంతాపూర్ మాజీ కార్పోరేటర్ గంధం జ్యోత్స్న నాగేశ్వర్ రావు గారు ,సీనియర్ నాయకులు నందికొండ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు ..

ఈ కార్యక్రమంలో సీరియల్ నటీమణులు శ్వేత, రాగిణి, సుమణ శ్రీ లు పాల్గొని సందడి చేశారు



# బాలెంల వెంకటయ్య పార్థీవ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన బి.ఆర్.ఎస్ మండల నాయకులు



**అడ్డగుడూర్ మండల :**అడ్డగూడూర్ మండల కేంద్రానికి చెందిన బాలెంల వెంకటయ్య వయస్సు 60 సంవత్సరాలు అనారోగ్య కారణంతో తుదిశ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న మండల పార్టీ అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి,మాజీ మార్కెట్ చైర్మన్ చిప్పలపల్లి మహేందర్ నాథ్ వెంకటయ్య పార్థీవ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారితోపాటు మాజీ డైరెక్టర్ పూలపెల్లి జనార్దన్ రెడ్డి, స్థానిక సర్పంచ్ బాలెంల త్రివేణి దుర్గయ్య, బిఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు పయ్యావుల రమేష్, బిఆర్ఎస్వీ తుంగతుర్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బాలెంల అరవింద్, పట్టణశాఖ అధ్యక్షుడు నాగులపెల్లి దేవగిరి,ఉప సర్పంచ్ వడకాల రణధీర్ రెడ్డి,మండల కోఆప్షన్ మెంబర్ మాథాను ఆంథోని,బిఆర్ఎస్ మండల నాయకులు బాలెంల విద్యాసాగర్,పరమేష్ గూడెపు,బాలెంల బాబుమహాజన్,గూడెపు నరేష్,గజ్జెల్లి రవి,బాలెంల మల్లయ్య,బాలెంల అయోధ్య,బాలెంల శంకర్ (రెమో),బాలెంల మధు,బాలెంల సురేష్,బాలెంల బాబురావు,బాలెంల మహేందర్,బాలెంల నరేష్,బాలెంల పాండు,అలువాల శంకర్,బాలెంల పరుశరాములు,బాలెంల జనార్దన్,గూడెపు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# చెన్నాపురంలో ఒడ్డె ఓబన్న విగ్రహ ఆవిష్కరణ



**మేడ్చల్ జిల్లా :**ఒడ్డే ఓబన్న జన్మదినం సందర్భంగా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాప్రా మండల జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ చెన్నాపురం పరిధిలో ఒడ్డే ఓబన్న విగ్రహ ఆవిష్కరణ భారీ సభ నిర్వహించి ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి హాజరై విగ్రహ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో సీఎం కేసీఆర్ అన్ని కులాలకు పెద్దపీట వేస్తున్నారని తెలియజేశారు. ఒడ్డె ఓబన్న బ్రిటిష్ సామ్రాజ్యవాదులతో పోరాటం చేసిన వ్యక్తి అని,బహుజన కులాల కోసం ఎంతో పోరాటం చేసారని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో వడ్డెర సంఘం నాయకుడు వడ్డెర వెంకటేష్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వచ్చిన వడ్డెర కులస్తుల బతుకులు మారలేదని, జవహర్ నగర్ లో వడ్డెర వాళ్ళు రాళ్లు కొట్టుకుని బ్రతికే వల్లే ఎక్కువ అని,ఇపుడు ఆ రాళ్లు కూడా కొట్టకుండా గుట్టల చుట్టూ కంచె వేసి వారి పొట్ట కొడుతున్నారని, ఇప్పటికైనా వడ్డెర కులస్థులు పడుతున్న బాధలను ప్రభుత్వం గుర్తించి వారు రాళ్లు కొట్టుకుని బ్రతికేందుకు 20 ఎకరాల స్థలం కేటాయించాలని, అలాగే వడ్డెర కులం నుంచి కూడా ఎం ఎల్ ఏ, ఎం పి లు ఉండాలని, వడ్డెర కులాన్ని బి సి ల లో కాకుండా ఎస్. టి ల లో చేర్చాలని, అపుడే వడ్డెర కులస్థులు కూడా సమానంగా ఎదగ గలుగుతారని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో మేయర్ మేకల కావ్య, డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్తా,టి ఆర్ ఎస్ అధ్యక్షుడు కొండల్ ముదిరాజ్, కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, వివిధ పార్టీల కార్యకర్తలు, కుల నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అంతిమయాత్ర వాహనాన్ని పద్మశాలి మహాజన సంఘానికి అందజేసిన

**తడక కల్పన ఫౌండేషన్ చైర్మన్ తడక చారులత,తడక యాదగిరి**





భూదాన్ పోచంపల్లి గ్రామ ప్రజల అవసరాల కోసం అంతిమయాత్ర వాహనాన్ని పద్మశాలి మహాజన సంఘానికి తడక కల్పన ఫౌండేషన్ చైర్మన్ తడక చారులత,తడక యాదగిరి అందజేశారు. సమాజంతో పాటు పట్టణంలోని అన్ని వర్గాల వారికి అందుబాటులో ఉండే విధంగా ఈ వాహనాన్ని నిర్వహిస్తామని మహాజన సంఘం అధ్యక్షులు సీత రాములు తెలిపారు. బుధవారం ఉదయం వాహన పూజ అనంతరం పద్మశాలి సంఘం వారికి కల్పన ఫౌండేషన్ చైర్మన్ తడక చారులత అప్పగించారు. ఈ కార్యక్రమంలో తడక కల్పన ఫౌండేషన్ ట్రస్టులు తడక యాదగిరి,చిక్క శ్రీనివాస్, దోర్నాల రవీందర్, తడక లావణ్య, అంక మురళి, గుండు పాండు, గంజి అంజయ్య, కర్నాటి అంజమ్మ, మనం మల్లేష్, గంజి బసవలింగం, కొంగరి నరసింహ, జల్దీ నరసింహ, సీత దామోదర్, తదితరులు పాల్గొన్నారు.




# అరుంధతి అస్పత్రి లో జర్నలిస్టులకు ఉచిత వైద్య సేవలువెల్లడించిన మర్రి రాజశేఖర్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ :**జర్నలిస్టుల ఆరోగ్య భద్రత కోసం అత్యాధునిక వైద్య సదుపాయాలతో అరుంధతి ఆసుపత్రిలో ఉచితంగా వైద్య సేవలు అందిస్తామని అరుంధతి ఆస్పత్రి కార్యదర్శి, బిఆర్ఎస్ మర్రి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. తెలంగాణ మేడ్చల్ జిల్లా జర్నలిస్టులకు పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 70 మంది జర్నలిస్టులకు గుండె, లివర్, కిడ్నీ లకు సంబంధించి 2డి ఈకొ, ఈసిజి, ఆల్ట్రా స్కానింగ్, లతొ పాటు 20 రకాల పరీక్షలు చేశారు. అనంతరం సంబంధిత వైద్యులు పరీక్షించి తగిన సూచనలు చేశారు. అనంతరం మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ విలేకరులు ఆరోగ్య విషయంలో జాగ్రత్తగా ఉండాలని కోరారు. జర్నలిస్టులు తమ కుటుంబ సభ్యులతో తమ ఆసుపత్రిలో సదుపాయాలను తెలిపారు. తమ వైద్య సిబ్బంది విలేకరులకు సేవలందించేందుకు ఎప్పుడు అందుబాటులో ఉంటారని తెలిపారు. సామాన్య ప్రజానీకానికి కూడా ఉచిత వైద్య సదుపాయాల కోసం తెలియజేయాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. విలేకరుల ఆరోగ్య భద్రత విషయంలో ప్రత్యేక చొరవ తీసుకున్న మరి రాజశేఖర్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. జిల్లాలోని జర్నలిస్టులు మెగా వైద్య శిబిరంలో జర్నలిస్టులు తమ కుటుంబ సభ్యులతో వచ్చి అందరికీ అన్ని రకాల వైద్య పరీక్షలు చేయించుకోవాలనికోరారు. నిర్వహించిన వైద్య పరీక్షల్లో అన్ని రకాల వైద్య పరీక్షలతో పాటు, జర్నలిస్టు కుటుంబ సభ్యులు వినియోగించుకున్నారని ఈ సందర్భంగాతెలిపారు.

# కాంగ్రెస్ మండల అధ్యక్షుడి కోసం నెల్లికుదురు మండలంలో సర్వసభ్య సమావేశం

స్థానిక జిల్లా కేంద్రంలోని నెల్లికుదురు మండలంలో, బైరు అశోక్ గౌడ్, అధ్యక్షతన, మండల కాంగ్రెస్ అధ్యక్షుడి కోసం సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది, ఈ సమావేశానికి, వివిధ గ్రామాల నుంచి సీనియర్, యువ కాంగ్రెస్ కార్యకర్తలు హాజరయ్యారు, మండలంలో, మళ్లీ మన కాంగ్రెస్ పార్టీకి పునర్జీవం పోద్దామని,గ్రామాల్లో పట్టణాలలో పల్లె పల్లె లో వాడవాడ నా గతం లో కాంగ్రెస్ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగింది, పింఛన్లు కానీ ఇందిరమ్మ ఇండ్లు కానీ ఎన్నో ప్రజా ఉపయోగ, కార్యక్రమాలు చేపట్టడం జరిగింది, అంతేకాకుండా, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు గ్రామ అధ్యక్షులు తదితర హోదాలకు సంబం ధించిన ఎన్నికలు చేపడుదామ నీ,ఈ సర్వసభ్య సమావేశంలో చర్చించడం జరిగింది.

శుభ తెలంగాణ
RNI-TELTEL/2017/72695
ఉన్నది ఉన్నట్టుగా రాసే తెలుగు దినపత్రిక
గురువారం | మేడ్చల్
12 జనవరి 2023
www.subhatelangana.in


## హామీలు నెరవేర్చడంలో విఫలమైన రాష్ట్ర ప్రభుత్వం

- రైతు రుణమాఫీ ఊసే లేదు... బ్యాంకుల్లో తీసుకున్న రుణాలకు వడ్డీ పెరిగి నానా ఇబ్బందులు పడుతున్న రైతులు
- అద్భుతాలు చేశామంటున్న బీఆర్ఎస్ నేతలు ఏం చేశారో ప్రజలకు చెప్పాలి
- జిల్లా కాంగ్రెస్ నాయకులు మారిశెట్టి మల్లేష్



**అడ్డగుదూర్ మండల** :రెండుమార్లు అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని జిల్లా కాంగ్రెస్ నాయకులు మారిశెట్టి మల్లేష్ విమర్శించారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలంగాణను ప్రకటించడంలో కాంగ్రెస్ పాత్ర కీలకమైందని, కాంగ్రెస్ పార్టీ హయాంలో తీసుకొచ్చిన పరిశ్రమలే ఇప్పుడు తెలంగాణకు రాబడిని తీసుకొస్తున్నాయన్నారు. ఆరోగ్యశ్రీ, ఇందిరమ్మ ఇల్లు, ఉపాధి హామీ, 108, రైతు రుణమాఫీ, రూపాయికి కిలో బియ్యం వంటి అనేక ప్రజా అవసరాల పథకాలను కాంగ్రెస్ పార్టీ తీసుకొచ్చిందని గుర్తు చేశారు. కుల, మతాల కతీతంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన అందించిందని, కాంగ్రెస్ పాలనలోనే దేశం, రాష్ట్రంలో అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని ఆయన పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ పాలనలో అప్పులు తప్ప అభివృద్ధి లేదని మండిపడ్డారు. రాష్ట్రంలో రైతు రుణమాఫీ ఊసే లేదని, ఎన్నికల హామీ మేరకు రైతులు బ్యాంకుల్లో తీసుకున్న పంట రుణాలను వెంటనే మాఫీ చేయాలని మల్లేష్ డిమాండ్ చేశారు. బ్యాంకులో తీసుకున్న రుణాలకు వడ్డీ పెరిగి రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే బ్యాంకుకు రుణమాఫీ నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని కేసీఆర్ దళితులను మోసం చేశాడని. పది లక్షల ఎకరాల భూమిని దళితులకు పంచిన ఘనత కాంగ్రెస్ కే దక్కుతుందన్నారు. తెలంగాణ ఏర్పాటు నాటికి 70 వేల కోట్ల అప్పు ఉండగా ఆరేళ్లలో మూడున్నర లక్షల కోట్ల అప్పు చేసి పెట్టాడు కేసీఆర్ అని మండిపడ్డారు.

## ప్రజాసమస్యలపై ,నవతెలంగాణ, నిరంతర పోరాటం

ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య-తొర్రూర్



**తొర్రూర్ డివిజన్** :ప్రజా సమస్యలపై నవతెలంగాణ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య అన్నారు బుధవారం
నవతెలంగాణ నూతన సంవత్సర క్యాలెండర్ ను డివిజన్ కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో జర్నలిస్ట్ చీకటి వీరన్న గౌడ్ ఆధ్వర్యంలో ఐజేయూ జాతీయ కౌన్సిల్ సభ్యులు దూలం శ్రీనివాస్ గౌడ్, ఎంపీపీ అంజయ్య క్యాలెండర్ ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రజాసమస్యలు వెలికితీసి ప్రజలకు న్యాయం జరిగే వరకు నవతెలంగాణ దినపత్రిక నిరంతరం పనిచేస్తుందని అన్నారు నిజాన్ని నిర్భయంగా రాయడంలో ఈ పత్రిక ముందుంటుందని కొనియాడారు కష్టజీవులకు బాసటగా నిలిచి కార్మిక, కర్షక ,శ్రామిక, రైతుల, పేదల బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి నవతెలంగాణ పత్రిక నిరంతరం పనిచేస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు బిజ్జాల వెంకటరమణ, నారాయణ రాజు, మెరుగు రమేష్, గౌడ్, లకావత్ యాదగిరి నాయక్, పంజాల శ్రీకాంత్, చిలుకమారి భాస్కర్, పంజాల శ్రీకాంత్, నల్లపు రాజు, కస్తూరి పులేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఐజేయూ జాతీయ కౌన్సిల్ సభ్యునిగా కృష్ణారెడ్డి

- ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయూ) జాతీయ కౌన్సిల్ సభ్యునిగా సీనియర్ జర్నలిస్ట్ తీగల కృష్ణారెడ్డి నియమితులయ్యారు



**తొర్రూర్ డివిజన్** : ఈనెల 8 , 9 ,10 తేదీల్లో హైదరాబాద్ లోని పటాన్ చెరులో టీయూడబ్ల్యూజే రాష్ట్ర ద్వితీయ మహాసభలు, ఐజేయూ ప్లీనరీ నిర్వహించారు.
ఈ ప్లీనరీలో మండలంలోని అమ్మాపురం గ్రామానికి చెందిన కృష్ణారెడ్డిని ఐజేయూ జాతీయ కౌన్సిల్ సభ్యునిగా నియమించారు.
ఈయన గతంలో టీయూడబ్ల్యూజే-143 సంఘ రాష్ట్ర కమిటీ సభ్యునిగా, పాలకుర్తి నియోజకవర్గం ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శిగా సుదీర్ఘ కాలం పని చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రెస్ క్లబ్ ఈసీ మెంబర్ గా వ్యవహరించారు. జర్నలిస్టుగానే కాకుండా యువతను పలు క్రీడల్లో ప్రోత్సహించడంలో ఆయన ముందున్నారు. స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ తొర్రూరు (సాట్) ను నెలకొల్పి క్రీడల అభివృద్ధికి దోహదపడ్డారు.
ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సౌకర్యాల కల్పనకు కృషి చేశారు.
నియోజకవర్గంలో జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్య పరిష్కారంలో, ఇతర సమస్యల పరిష్కారంలో ఆయన ముందున్నారు. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో జర్నలిస్టుల పక్షాన పోరాటం చేశారు. తొర్రూరు కేంద్రంగా జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేశారు.

**ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ....**
జర్నలిస్టు వృత్తి పవిత్రమైందని, వృత్తి గౌరవాన్ని ఇనుమడింప చేసే విధంగా ప్రతి ఒక్క జర్నలిస్ట్ వ్యవహరించాలన్నారు.
తనపై నమ్మకంతో ఐజేయూ జాతీయ కౌన్సిల్ సభ్యునిగా నియమించిన సంఘ నాయకులకు కృష్ణారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# కంటి వెలుగు నిర్వహణ పై సమావేశం

తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి సయ్యద్ అలీ ముర్తుజా రిజ్వి , కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ శ్వేతా మహంతి





సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలోని జనవరి 18వ తేదీ నుండి ప్రారంభం కానున్న కంటి వెలుగు కార్యాక్రమ ఏర్పాట్లను రెండు రోజుల్లో పూర్తి చేసుకొని సన్నద్ధంగా ఉండాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి సయ్యద్ అలీ ముర్తుజా రిజ్వీ అన్నారు. 100రోజుల పాటు నిర్వహించే ఈ కార్యాక్రమంలో అన్నీ బృందాలు ఎలాంటి లోటు పాట్లు లేకుండా షెడ్యూల్ ప్రకారం కార్యాక్రమం నిర్వహించేలా అధికారులు ప్రణాళికలు సిద్దం చేసుకోవాలని ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ శ్వేతా మహంతి, జిల్లా కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్, ప్రజారోగ్యం, కుటుంబ సంక్షేమ సంచాలకులు డా. జి. శ్రీనివాసరావు లతో కలిసి వైద్యాధికారులతో కంటి వెలుగు కార్యక్రమ అమలుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సూర్యాపేట జిల్లాలో 53 కంటి వెలుగు బృందాలు ఏర్పాటుచేసినట్లు తెలిపారు. బృందాలన్నింటికి శిక్షణ ఇచ్చి సన్నద్ధం చేయాలన్నారు. కంటి పరీక్షలు నాణ్యతతో చేయడం ఎంతో ముఖ్యమని ఆయన తెలిపారు. రిజిస్ట్రేషన్, కంటి స్క్రీనింగ్ తదుపరి రెండుసార్లు డాటా నమోదు చేయాల్సి ఉంటుందని, నమోదులో ఎటువంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. కంటి వెలుగు శిబిరాన్ని సోమవారం నుండి శుక్రవారం వరకు వారానికి 5 రోజులు నిర్వహించాలన్నారు. లేటెస్ట్ వర్షన్ యాప్ ఇన్స్టాల్ చేసుకోవాలన్నారు. ప్రతి రోజు కార్యక్రమం పూర్తి కాగానే ఇంవెంటరీ మాడ్యూల్ లో వివరాలు నమోదు చేయాలని అన్నారు. సిబ్బంది రానున్న ఐదు రోజులు అందుబాటులో ఉండి అన్ని పరికరాలు ముందస్తుగా చూసుకొని ఎన్నికల సన్నద్ధంలా ఒకరోజు ముందుగానే సిద్ధంగా ఉండాలన్నారు. ప్రణాళికాబద్ధంగా సమన్వయంతో ప్రతిరోజు 120 మంది పరీక్షలకు వచ్చేట్లు చూడాలన్నారు. ప్రత్యేక అధికారులు పర్యవేక్షణ చేసి, అధికారులు, ప్రజాప్రతినిధులను సమన్వయం చేయాలన్నారు.

**సమస్య వస్తే అప్రమత్తంగా ఉండాలి కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ శ్వేతా మహంతి**

జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్ ఏర్పాటుచేసి ఏవైనా సమస్య తలెత్తితే శిబిరం బృంద, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారుల అప్రమత్తంగా ఉంటూ సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ శ్వేతా మహంతి అన్నారు. బఫర్ సిబ్బంది, మెటీరియల్ అందుబాటులో ఉంచుకోవాలన్నారు. సమస్యలు వస్తే, అర గంటలో రీప్లేస్ చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకోవాలని, పీఆర్, మునిసిపల్ అధికారులు కార్యక్రమంలో పాలుపంచుకోవాలని ఆమె తెలిపారు.



ఇన్వెంటరీ ని నమోదు చేస్తూ, షెడ్యూల్ ప్రకారం కార్యక్రమ నిర్వహణ చేయాలన్నారు.

**సిబ్బందికి సెలవులు రద్దు వైద్య, కుటుంబ సంక్షేమ సంచాలకులు జి. శ్రీనివాసరావు**

కంటి వెలుగు కార్యాక్రమం నేపధ్యంలో అధికారులు, సిబ్బందికి ఎటువంటి సెలవులు మంజూరు చేయకూడదని వైద్య, కుటుంబ సంక్షేమ సంచాలకులు జి. శ్రీనివాసరావు వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు తెలిపారు. కంటి వెలుగు కార్యక్రమ నిర్వహణ తో రోజువారి ప్రజాసేవలకు ఎటువంటి ఆటంకం కలగకుండా చూడాలన్నారు. ఎంసిహెచ్, ఎన్సీడి, ఇమ్యునైజేషన్ తదితర సేవలు ఆగకూడదని సూచించారు. ఈ కార్యాక్రమంలో అదనపు కలెక్టర్ ఎస్. మోహన్ రావు, టీఎస్ఎంఐ డిసి ఎండి చంద్రశేఖర్ రెడ్డి, డిఎంహెచ్ఓ డాక్టర్ కోట చలం, డిపిఓ యాదయ్య, మున్సిపల్ కమిషనర్లు, మెడికల్ ఆఫీసర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దుగ్యాల సేవలు చిరస్మరణీయం

- ఎమ్మెల్యేగా దుగ్యాల అందించిన సేవలు చిరస్మరణీయమని రైతుబంధు సమితి జిల్లా కమిటీ సభ్యులు రామ సహాయం కిషోర్ రెడ్డి అభిప్రాయపడ్డారు.






**తొర్రూర్ డివిజన్** :డీ ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు వెల్తూరి మల్లేష్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే దుగ్యాల శ్రీనివాసరావు వర్ధంతిని పురస్కరించుకొని బుధవారం డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనం ఎదుట మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.
కార్యక్రమాన్ని కిషోర్ రెడ్డి ప్రారంభించి ప్రసంగించారు.
తెలంగాణ ఉద్యమం ఉధృతంగా కొనసాగుతున్న సమయంలో 2004లో నాటి చెన్నూరు ( ప్రస్తుతం పాలకుర్తి) ఎమ్మెల్యేగా సేవలందించారని గుర్తు చేశారు.
నాటి ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖరరెడ్డి సహకారంతో ఆయన నియోజకవర్గంలో విద్య, వైద్యం, వ్యవసాయం,సాగు నీటి ప్రాజెక్టులను మంజూరు చేయించడంతో పాటు రూ. 1,100 కోట్ల విలువైన అభివృద్ధి పనులు చేశారని గుర్తు చేశారు. తొర్రూరులో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయడంలో,ఆదర్శ పాఠశాల మంజూరీలో,మౌలిక సౌకర్యాల కల్పనలో దుగ్యాల చేసిన కృషి ఎనలేనిదన్నారు.
దుగ్యాల మానవ విలువలు కలిగిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఈ ప్రాంత ప్రజల కోసం,రైతుల కోసం ఆయన ఎంతగానో శ్రమించారని గుర్తు చేశారు. దుగ్యాల వంటి మహానేత వర్ధంతి సందర్భంగా పేదలకు అన్నదానం చేయడం అభినందనీయమన్నారు. దుగ్యాల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,దుగ్యాల అభిమానులు మిట్ట కోల లక్ష్మణ్,దశరథం,నరేష్, వెలికట్ట వార్డు సభ్యుడు రాజు, అమీర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రగాఢ సానుభూతి తెలిపిన ఎన్ బీబీజేఆర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పస్తం సైదులు



**తొర్రూర్ డివిజన్** :తొర్రూర్ పట్టణ కేంద్రానికి చెందిన నేషనల్ బేడ (బుడగ)జంగం రిజర్వేషన్ పోరాట సమాఖ్య సంఘం(ఎన్ బీబీజేఆర్పీఎస్)మహబూబాబాద్ జిల్లా సహకార్యదర్శి భూతం సైదులు తండ్రి భూతం వీరస్వామి బుధవారం స్వర్గస్థులైనారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన తన నివాసంలో తెల్లవారు జామున మృతిచెందారు. భూతం సైదులు తండ్రి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడిని ప్రాధిస్తూ పార్థివ దేహాన్ని సందర్శించి భౌతికకాయంపై ఎన్ బీబీజేఆర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పస్తం సైదులు పూలమాల వేసి నివాళు లర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని ఆ కుటుంబానికి ఇవ్వాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నానని పస్తం సైదులు అన్నారు. ఎన్ బీబీజేఆర్పీఎస్ సంఘం నేషనల్ ఉపాధ్యక్షుడు కిన్నెర చిన్న గురవయ్య, నేషనల్ సలాదారుడు పేర్ల సమ్మయ్య,మహబూబాద్ జిల్లా అధ్యక్షుడు కొండపల్లి శ్రీనివాస్,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నర్కుటి రామరాజు, జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు తుర్పాటి సతీష్,తొర్రూర్ మండల సలహాదారుడు టేకి జంపన్న, కళ్యాణి సమ్మయ్య, శివ, నర్కుటి రవణ, తూర్పాటి రమేష్, కిన్నెర వెంకన్న,పస్తం సాంబ తదితరులు భూతం వీరస్వామి పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

## సేవాలాల్ జయంతి రోజున ప్రభుత్వ సెలవుదినంగా ప్రకటించాలి.

సేవాలాల్ సేన మండల ఇన్చార్జ్ జాటోత్ సురేష్ నాయక్.



**తొర్రూర్ డివిజన్** :సేవాలాల్ మహారాజ్ జయంతి పురస్కరించుకొని ఫిబ్రవరి 15 న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారిక సెలవు దినంగా ప్రకటించాలని సేవాలాల్ సేన తోరూర్ మండల ఇన్చార్జ్ జాటోత్ సురేష్ నాయక్ అన్నారు.
నేడు సేవాలాల్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సేవాలాల్ వెంకన్న నాయక్ ఆదేశాను సారం ఈ రోజు తొర్రూర్ మండల తహసీల్దార్ వేమిరెడ్డి రాఘవరెడ్డి కి వినతి పత్రాన్ని సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సురేష్ నాయక్ మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి %ఖజ=% మానుకోట కు విచేస్తున్న సందర్భంగా సేవాలాల్ మహారాజ్ జయంతి ఫిబ్రవరి 15 న ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించాలి. సేవాలాల్ సేన%ఖజ=% మానుకోట జిల్లా పర్యటనలో సేవాలాల్ మహారాజ్ జయంతి ఫిబ్రవరి 15 అధికారిక ప్రభుత్వ సెలవు దినంగా మానుకోట సమీకృత కలెక్టరేట్ భవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రకటించాలి అని ఆయన తెలిపారు. ఈరోజు జిల్లా వ్యాప్తంగాఅన్ని మండలాల్లో తహసిల్దార్లకు వినతి పత్రాలు ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో సేవాలాల్ సేన నాయకులు జాటోత్ శ్రీనివాస్, జాటోత్ రవి,జాటోత్ అమర్ సింగ్ పాల్గొన్నారు

## విద్యార్థుల ఆకలి తీర్చడం అభినందనీయం

**తొర్రూర్ డివిజన్** :పేద విద్యార్థుల ఆకలి తీర్చడం అభినందనీయమని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గజ్జల రమేష్ అన్నారు.రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు,ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు ఆదేశాల మేరకు బుధవారం డివిజన్ కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బాల బాలికలకు మధ్యాహ్న భోజనాన్ని ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్టు పాలకుర్తి నియోజకవర్గ కోఆర్డినేటర్ పంజా కల్పన ఆధ్వర్యంలో ప్రారంభించారు.
సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివే విద్యార్థిని,విద్యార్థులు గ్రామీణ ప్రాంతానికి చెందిన వారు కావడం వల్ల ఉదయం 8.30 గంటలకు నిర్వహించే స్టడీ అవర్స్ కి రావడం వల్ల ఇంటిదగ్గర నుండి లంచ్ బాక్స్ తెచ్చుకోక అర్ధాకలితో చదువును అర్జించలేరని గ్రహించిన మంత్రి దయాకర్ రావు కళాశాలలో మధ్యాహ్న భోజనం ప్రారంభించి అన్నదాతగా నిలిచారని అన్నారు. దయాకర్ రావుకు పేద విద్యార్థులు రుణపడి ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ నారాయణ,కుమారస్వామి, సువర్ణ, నర్సయ్య,రాం బ్రహ్మాచారి, అన్నపూర్ణ, ఉప్పలయ్య ,మల్లయ్య, అనిత, రాజేష్ ,అలీ,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# షూటింగ్ బాల్ క్రీడల్లో సత్తా చాటించాలి

- షూటింగ్ బాల్ అసోసియేన్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్

**తొర్రూర్ డివిజన్** : షూటింగ్ బాల్ క్రీడల్లో క్రీడాకారులు సత్తా చాటాలని షూటింగ్ బాల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మంగళపల్లి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ నెల 11, 12, 13 తేదీలలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడలో జరిగే రెండవ సౌత్ జోన్ జాతీయ క్రీడలకు తెలంగాణ జట్ల క్రీడాకారులకు బుధవారం బుధవారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు బివి.రావు అధ్యక్షతన రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు సుమారు రూ.1.50 లక్ష యాభై వేల రూపాయలు విలువగల క్రీడా దుస్తువులను శ్రీనివాస్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ క్రీడలలో మంచి నైపుణ్యం పొంది విజేతలుగా నిలిచి మంచిపేరు సంపాదించాలని కోరారు. క్రీడలలో గెలుపు ఓటములు సహజమే అయినప్పటికీ గెలుపు కొరకై దృఢ సంకల్పంతో ముందుకు వెళ్లాలని తెలిపారు.

Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com